Nayi Disha
Where Hope Meets Courage


# అభివృద్ధి సంబంధిత సవాళ్లున్న వ్యక్తుల్లో జీవన నైపుణ్యాల(లైఫ్ స్కిల్స్) ప్రాముఖ్యత

## దృష్టికోణంలో మార్పు

Nayi Disha
Where Hope Meets Courage

# అభ్యాసంలోని 7 ప్రధాన అంశాలు

- పాఠశాల విద్య ప్రధానంగా విద్య మరియు అక్షరాస్యత ఆధారిత శిక్షణపై దృష్టి పెడుతుంది. అయితే, పిల్లలు తమను తాము చూసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి అదనపు నైపుణ్యాలు కూడా అవసరం.
- ప్రత్యేకంగా పిల్లలు యుక్తవయసులోకి ప్రవేశించే సమయంలో, జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమైనది.






Nayi Disha
Where Hope Meets Courage

# ఎక్కడినుండి ప్రారంభించాలి

- అందరు పెద్దల మాదిరిగానే, పిల్లలు కూడా రోజుకు ఒక లక్ష్యం మరియు అంచనా వేసుకోగలిగే దినచర్య (రొటీన్) ఉన్నప్పుడు మరింత అభివృద్ధి చెందుతారు.
- ప్రత్యేకంగా పిల్లలు యుక్తవయసులోకి ప్రవేశించిన తర్వాత, వారి భవిష్యత్తు మరియు సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆలోచించడం చాలా ముఖ్యమైనది.




Nayi Disha
Where Hope Meets Courage

# ఎక్కడినుండి ప్రారంభించాలి

## మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి









- మీరు లేని సమయంలో మీ పిల్లలు తమకు తాము ఒక కప్పు టీ తయారు చేసుకోగలరా?
- మీరు లేని సమయంలో పిల్లలు తమ హాబీలతో సమయాన్ని సంతోషంగా గడపగలరా?
- మీరు లేని సమయంలో పిల్లలు తమ అవసరాలను ఇతరులకు తెలియజేయగలరా?
- పిల్లలు దారి తప్పిపోయినప్పుడు, సహాయం కోసం దారిని అడగగలరా?

**మీ పిల్లల అభ్యాసంలోని 7 ముఖ్య రంగాల్లో ఏ అంశాలపై మీరు మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందో అర్థం చేసుకోవడం చాలా అవసరం.**

# అభ్యాసంలో ఎదురయ్యే అడ్డంకులు

- లక్ష్యం మరియు క్రమబద్ధమైన దినచర్య లేకపోవడం వల్ల విసుగు కలుగుతుంది. ఆ విసుగు ప్రవర్తనలో మార్పులకు దారితీయవచ్చు.

- పిల్లలకు తమ చుట్టూ ఉన్న సహజ వాతావరణంతో సానుకూలంగా మెలగడం నేర్పించకపోతే, అలాగే తమ రోజుకు ఒక లక్ష్యం ఉందనే భావన కలగకపోతే, యుక్తవయసులో వచ్చే హార్మోన్ల మార్పులను ఎదుర్కోవడం చాలా కష్టంగా మారవచ్చు.



Nayi Disha
Where Hope Meets Courage

# అభ్యాసంలో ఎదురయ్యే అడ్డంకులు

యుక్తవయసులో, అభివృద్ధి సంబంధిత అనేక కారణాల వల్ల పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపించవచ్చు. ఈ దశకు చేరుకునే సమయానికి, పిల్లలు తమ అవసరాలు మరియు భావాలను తెలియజేయగల **నమ్మకమైన సంభాషణ విధానం ఉండటం** చాలా ముఖ్యమైనది.

అదనంగా, పిల్లల్లో ఉన్న కొన్ని **సామర్థ్యాలను గుర్తించి, వాటిని మరింత అభ్యాసం మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగించాలి.**

**తల్లిదండ్రులు గమనించే విషయాలు:**



Nayi Disha
Where Hope Meets Courage

# మీరు దృష్టి పెట్టవలసిన జీవన నైపుణ్యాలు

- ఇతరులతో కలసి మెలగగల సామర్థ్యం
- పిల్లల **సురక్షితత**ను నిర్ధారించడం
- **స్వతంత్రంగా** ఉండగల సామర్థ్యం



# ముందుగా భద్రత! మీ పిల్లల భద్రతకే అత్యంత ప్రాముఖ్యత

**మీ పిల్లలకు వ్యక్తిగత భద్రతకు సంబంధించిన హద్దులు మరియు నియమాలను అర్థమయ్యేలా చేయండి. ఉదాహరణకు:**

- తమ పేరు, చిరునామా మరియు సంప్రదించవలసిన వారి నంబర్‌ను గుర్తుంచుకోవడం.



- హాని కలిగించే వస్తువుల గురించి అవగాహన కల్పించడం. ఉదా: కత్తి.




- అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండడం నేర్పించడం



- సురక్షితమైన మరియు అసురక్షిత స్పర్శ/ పరిస్థితులను గుర్తించడం నేర్పించండి.




Nayi Disha
Where Hope Meets Courage

# సామాజిక సంబంధాలను పెంపొందిద్దాం – సామాజిక నైపుణ్యాల శిక్షణ

సంభాషణలను **శ్రద్ధగా వినడం** యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు నేర్పించండి.



**మర్యాదపూర్వకమైన భాషను ఉపయోగించడం** అలవాటు చేయండి.




**అవసరమైన సమయంలో సహాయం ఎలా అడగాలో వారికి తెలియజేయండి.**



రోజువారీ సంభాషణల్లో **భావోద్వేగాలను గుర్తించడం మరియు వాటికి అనుగుణంగా స్పందించడం** పిల్లలకు నేర్పించండి.



Nayi Disha
Where Hope Meets Courage

# స్వతంత్ర నైపుణ్యాలు

**పనులను బాధ్యతగా పూర్తి చేసే భావన పెంపొందించేందుకు అవసరమైన వ్యక్తిగత నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్)ను అభివృద్ధి చేయండి.**


పిల్లల పనులన్నింటినీ తల్లిదండ్రులే చేయడం వారి **ఎదుగుదల**ను అడ్డుకుంటుంది.



**భవిష్యత్తులో ఉపాధి మరియు వృత్తి జీవితానికి సిద్ధం కావడానికి,** పిల్లలను **ఇంటి పనుల్లో భాగస్వామ్యం** చేయండి.

రోజువారీ జీవితంలో ఎదురయ్యే పరిస్థితుల్లో **సమస్యలను పరిష్కరించే అవకాశాన్ని** వారికి **ఇవ్వండి.**

# జీవన నైపుణ్యాలను సృజనాత్మకంగా నేర్చుకుందాం!





కళలు, హస్తకళలు , కాగితాలను వర్గీకరించడం, దుస్తులు లేదా పాత్రలను సర్దిపెట్టడం వంటి **వృత్తి సంబంధిత నైపుణ్యాలను** కూడా యువత నేర్చుకోవచ్చు. ఈ నైపుణ్యాలు **భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు**గా మారవచ్చు.





Nayi Disha
Where Hope Meets Courage

# నైపుణ్యాల అభివృద్ధి ఇంటి నుంచే ప్రారంభమవుతుంది!

- మీ పిల్లలకు బయట పార్కులో గడపడం, మొక్కలు మరియు పూలను చూడటం/తాకడం ఇష్టమైతే, వారికి తోటపని నైపుణ్యాలను నేర్పించవచ్చు. ఉదాహరణకు, మొక్కలు నాటడం, ప్రతిరోజూ నీళ్లు పోయడం, కలుపు మొక్కలను తొలగించడం వంటి పనులు నేర్పించండి.



- మీ పిల్లలకు శుభ్రం చేయడం ఇష్టపడితే మరియు అమ్మ వంట చేస్తుండగా వంటగదిలో ఉండడం ఆనందిస్తే, వారికి కొన్ని సులభమైన వంటకాలు నేర్పించడం, టేబుల్ సర్దడం, లేదా పాత్రలను సర్దిపెట్టడం నేర్పవచ్చు.



Nayi Disha
Where Hope Meets Courage

# పిల్లలను భాగస్వామ్యం చేసే ఇంటి పనులు: తోటపని

పిల్లలతో కలిసి మట్టిని తవ్వడం, విత్తనాలు నాటడం, మొక్కలకు నీరు పోయడం వంటి పనులు చేయండి. ఇవి వారికి అనేక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి:

**సామాజిక సంభాషణ నైపుణ్యాలు:** ఐ కాంటాక్ట్, ఎదుటివారిని పలకరించడం, తమ వంతు కోసం వేచి ఉండడం, సంభాషణ నైపుణ్యాలు.

**గణిత నైపుణ్యాలు:** లెక్కించడం, అమ్మకాల లెక్కింపు, మొక్కలు నాటేందుకు కొలతలు తీసుకోవడం.



**సమస్యను పరిష్కరించడం మరియు కార్యనిర్వహణా నైపుణ్యాలు:** ప్రణాళిక రూపొందించడం, గమనించడం, సమాచారం సేకరించడం, పనిని పూర్తి చేయడం.

**తోటపని తోటకే కాకుండా తోటను చూసుకునే వ్యక్తికీ ఎంతో మేలు చేస్తుంది!**

**భాషా నైపుణ్యాలు:** సూచనలు పాటించడం, కొత్త పదాలను నేర్చుకోవడం, భావాలను వ్యక్తపరచడం, చర్చించడం.

Nayi Disha
Where Hope Meets Courage

# పిల్లలను భాగస్వామ్యం చేసే ఇంటి పనులు: బట్టలు ఉతకడం

బట్టలు ఎలా ఉతకాలో పిల్లలకు నేర్పించడం ద్వారా వారికి ఈ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి:

మాటల ద్వారా మరియు **దృశ్య సూచనల ద్వారా ఇచ్చే ఆదేశాలను అనుసరించడం** నేర్చుకుంటారు.

బట్టలను వర్గీకరించడం ద్వారా **వర్గీకరణ నైపుణ్యాలు అభివృద్ధి** చెందుతాయి.



**గణిత నైపుణ్యాలు:** ఉదాహరణకు డిటర్జెంట్‌ను కొలవడం, సరైన పరిమాణాన్ని ఉపయోగించడం.

**సమస్య పరిష్కార మరియు క్రమబద్ధత నైపుణ్యాలు:** ఎక్కువ సబ్బు వేస్తే ఏమవుతుంది వంటి పరిస్థితులను అర్థం చేసుకోవడం, బట్టలను ఆరబెట్టడం, ఆరిన తర్వాత తీసుకురావడం, మడత పెట్టడం వంటి దశలను క్రమంగా చేయడం.

Nayi Disha
Where Hope Meets Courage

# పిల్లలను భాగస్వామ్యం చేసే ఇంటి పనులు: పత్రాలను (ఫైళ్లు) క్రమబద్ధంగా ఉంచడం

పేపర్లను రంగులు / తేదీలు/ మొదటి అక్షరాల ప్రకారం **వర్గీకరించడం**, అలాగే **ఫోల్డర్లకు లేబుల్‌లు పెట్టడం** వంటి పనుల్లో పిల్లలను భాగస్వామ్యం చేయండి. ఇది వారికి ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది:



- భవిష్యత్తులో కార్యాలయం లేదా గ్రంథాలయంలో పని చేయడానికి అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి
- వర్గీకరణ, క్రమబద్ధత (అమరిక) మరియు నిర్వహణ నైపుణ్యాలు మెరుగుపడతాయి.
- సూచనలను అర్థం చేసుకుని అనుసరించడం నేర్చుకుంటారు.
- పదజాలం అభివృద్ధి చెందుతుంది (చదవడం, రాయడం, జాబితా తయారు చేయడం, సరిపోల్చడం మొదలైనవి).

Nayi Disha
Where Hope Meets Courage

# పిల్లలను భాగస్వామ్యం చేసే ఇంటి పనులు: భోజనానికి టేబుల్ సిద్ధం చేయడం



భోజన సమయంలో టేబుల్‌ను ఎలా సిద్ధం చేయాలో అర్థం చేసుకుని సూచనలను అనుసరించడం ద్వారా పిల్లలు అనేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు.

భోజనానికి అవసరమైన ప్లేట్ల సంఖ్యను నిర్ణయించడం, స్పూన్లు, గరిటెలు మరియు ఇతర వస్తువుల అవసరాన్ని గుర్తించడం వంటి సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.
వస్తువులను ఒక నిర్దిష్ట క్రమంలో అమర్చడం వంటి దశల వారీగా చేసే నైపుణ్యాలను అర్థం చేసుకుంటారు.

Nayi Disha
Where Hope Meets Courage

# పిల్లలను భాగస్వామ్యం చేసే ఇంటి పనులు: ఆహారం తయారీ మరియు వంట పనులు

పదార్థాలను కలపడం, వంట పదార్థాలను వెతికి తీసుకురావడం, తయారీ విధానాన్ని చదవడం, కొలతలు తీసుకోవడం మరియు వడ్డించడం వంటి పనుల్లో పిల్లల సహాయాన్ని తీసుకోండి. ఇది వారికి ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది:







**అవగాహన పెరుగుతుంది:** వంట విధానాలను చదవడం మరియు సులభమైన గణిత కొలతల ద్వారా వారి అవగాహన మరియు పరిజ్ఞానం పెరుగుతుంది.

**భాషా నైపుణ్యాలు:** స్పష్టంగా మాట్లాడడం, పదజాలాన్ని విస్తరించడం, వివరించడం, వ్యాఖ్యానించడం, సమాచారం గుర్తు పెట్టుకోవడం మరియు ప్రశ్నలు అడగడం వంటి నైపుణ్యాలు మెరుగుపడతాయి.

**క్రమబద్ధత నైపుణ్యాలు:** "మొదట ఏమి చేయాలి?", "తర్వాతి దశ ఏమిటి?", "ఏది తగ్గింది?" వంటి విషయాలను అర్థం చేసుకోవడం నేర్చుకుంటారు.

Nayi Disha
Where Hope Meets Courage

# పిల్లలను భాగస్వామ్యం చేసే ఇంటి పనులు: ఆహారం తయారీ మరియు వంట పనులు



ప్రాథమిక వంట నైపుణ్యాలను నేర్చుకోవడం మరియు తమ కోసం సులభమైన భోజనాలను తయారు చేయగలగడం దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

వారు ప్రయత్నించగల కార్యకలాపాలు:



→ పండ్లను కలిపి సలాడ్‌ను సిద్ధం చేయడం



→ మైక్రోవేవ్‌లో పాప్‌కార్న్ తయారు చేయడం

Nayi Disha
Where Hope Meets Courage

# చిన్న అభినందన కూడా ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది!

పిల్లలను ప్రోత్సహించడానికి రివార్డ్ చార్టులను ఉపయోగించవచ్చు.

పిల్లలు చేసిన పనులను చూపించే ఫోటోలతో ఒక అచీవ్‌మెంట్ వాల్ కూడా తయారు చేయవచ్చు.

వారు ఒక పని విజయవంతంగా పూర్తి చేసినప్పుడు, రివార్డ్ చార్ట్‌పై వారి ఫోటోలు లేదా స్టిక్కర్లు అతికించవచ్చు.
ఈ విధానం చిన్న పిల్లలకు మరింత అనుకూలంగా ఉంటుంది.

"మీరు పిల్లల కోసం ఏమి చేస్తారన్నది కాదు, వారు తమ కోసం తాము చేసుకునేలా మీరు ఏమి నేర్పారన్నదే వారిని విజయవంతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతుంది."
~ ఆన్ లాండర్స్



# Nayi Disha & తల్లిదండ్రులు మీకు సహాయంగా ఉన్నారు!

Where Hope Meets Courage

మీ ప్రత్యేక అవసరాలున్న పిల్లలను పెంచే సమయంలో వచ్చే మీ అన్ని సందేహాలను తీర్చడానికి
నయీ దిశా యొక్క **పేరెంట్ వాట్సాప్ గ్రూపులు** & **మంత్లీ సపోర్ట్ గ్రూపులు** ఉన్నాయి

పేరెంట్స్ కమ్యూనిటీలో చేరడానికి లేదా మరిన్ని వివరాల కోసం,
contactus@nayi-disha.org కు పంపండి & **www.nayi-disha.org** ను సందర్శించండి.
మీ పిల్లల నెలసరి సమయంలో సంరక్షణ మరియు ఆరోగ్యం గురించి మరిన్ని వనరులు పొందండి.

